


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
డిసెంబర్ 12, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## 'చేతి'కి ఓటేస్తే.. చేతగాని సీఎంను రుద్దారు

**మూటలపై ఉన్న శ్రద్ధ.. ఇచ్చిన మాటపై లేదా?**

**ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ**

**ఎమర్జెన్సీ రోజులను తలపించేలా రాష్ట్రంలో నిర్బంధ పాలన**

**నమ్మి అధికారం ఇస్తే తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు**

**ఈ కుటిల చర్యలకు ప్రతిస్పందనగా కాంగ్రెస్ గుర్తులు చెరిగిపోవడం ఖాయం..**

**మేం అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాలను గాంధీభవన్‌కు సాగనంపుతాం**

**గత పదేళ్లలో పెంచిన సంపదను దోచుకుంటున్నారని ఆరోపణ**

హైదరాబాద్: కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలకు తెలంగాణ ముఖ్యమంత్రి పంపుతున్న మూటలపై ఉన్న శ్రద్ధ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాటలపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. రాష్ట్రంలో చేతి గుర్తుకు ఓటేస్తే చేతగాని సీఎంను ప్రజల నెత్తిన రుద్దారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణను ఆగమాగం చేసిందని,

(మిగతా 2వ పేజీలో)

## మీ ఆస్తులు జప్తు చేస్తే తెలిసొస్తుంది

**అధికారుల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం**

**మీ ఇష్టం వచ్చినట్లు అనుమతులిచ్చి.. తర్వాత కూల్చివేతలంటారా?**

**సివిల్ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి ఘాటు వ్యాఖ్యలు**



హైదరాబాద్: అక్రమ నిర్మాణాలకు ముందుగా అనుమతులిచ్చి, ఆ తర్వాత కొన్నేళ్లకు కూల్చివేత నోటీసులిచ్చే అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశాలు జారీ చేస్తే గానీ సరిగా విధులు నిర్వహించరని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. నష్టపరిహారం కూడా సదరు అధికారుల నుంచే వసూలు చేసేలా ఉత్తర్వులు జారీ చేయాల్సిన స్థితి వస్తుందని హెచ్చరించింది. అధికారుల ఆస్తులు జప్తు చేస్తే అప్పుడు తెలిసొస్తుందని పేర్కొంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత సమయంలో సర్కార్ పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని, అధికారుల తప్పులకు ప్రజాధనం వెచ్చి%శీ%చడం సరికాదని అభిప్రాయపడింది. నిర్మాణం అక్రమమైనప్పుడు ఆ నిర్మాణం చేపట్టడానికి ఎలా అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించింది. అవకతవకలకు పాల్పడి అనుమతులిచ్చి.. నిర్మాణం పూర్తయిన తర్వాత చెరువులు,

(మిగతా 2వ పేజీలో)



## భూబదిలీ కాగానే వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులు

**2026 జూన్ నాటికి ఏపీలోని భోగాపురం విమానాశ్రయం సిద్ధం**

**త్వరలో దేశవ్యాప్తంగా మరో 50 విమానాశ్రయాలు**

**కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**

**శంషాబాద్‌లో ఏఐ ఆధారిత ఎయిర్‌పోర్టు ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభం**

హైదరాబాద్: వరంగల్‌లో విమానాశ్రయానికి అదనంగా కావాల్సిన 250 ఎకరాల భూమి భారత ఎయిర్‌పోర్ట్ అథారిటీకి బదిలీ కాగానే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రక్రియను వేగంగానే నిర్వహిస్తుందని ఆశిస్తున్నామన్నారు. బుధవారం మధ్యాహ్నం శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్తగా ఏర్పాటు చేసిన నెక్ట్స్ జనరేషన్ ఎయిర్‌పోర్టు ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా ప్రతిపాదించిన విమానాశ్రయాల్లో

(మిగతా 2వ పేజీలో)



## పార్లమెంట్‌లో రచ్చ

**ఉభయ సభల్లో అధికార,విపక్షాల మధ్య రగడ**

**జార్జి సోరోస్-కాంగ్రెస్ బంధంపై చర్చించాలని బీజేపీ పట్టు**

**రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్‌పై నోటీసు ఇవ్వడంపై ఆగ్రహం**



## ఉదయం మనోజ్.. రాత్రి విష్ణు

**రాచకొండ సీపీ ఎదుట హాజరైన మోహన్‌బాబు కుమారులు**

**గంటన్నర చొప్పున విచారణ..**

**ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హోదాలో ఇద్దరినీ బైండోవర్ చేసిన సీపీ..**

## ఏపీని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దాం..
## కలెక్టర్ల సదస్సులో పవన్

- మీరు మౌనంగా ఉండటం వల్లే రూ10 లక్షల కోట్ల అప్పు
- కనీసం జీతాలు కూడా కూడా ఇవ్వలేని దుస్థితి
- గత ప్రభుత్వంలో మీరు చేసిన తప్పులు సరిదిద్దండి
- ఎపిని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించండి
- చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేద్దాం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దాం.



**అమరావతి:** మీ పని మీరు చేస్తే చాలు.. మిగిలింది ప్రభుత్వం చూసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఏపీ సచివాలయంలో నేడు జరిగిన జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పలు కీలక కామెంట్స్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం లక్ష్యంగా విమర్శలు చేసిన పవన్, అలాగే ఐఏఎస్, ఐపీఎస్ ల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా ఆయన రాష్ట్రానికి గూగుల్ తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనీయమని, సీఎం చంద్రబాబు నాయకత్వపు లక్షణాలకు ఇది నిదర్శనమని ప్రశంసించారు. అలాగే సీఎం చంద్రబాబు గొప్ప విజన్ తో పాలన సాగిస్తుంటే, అధికారులు కూడా అందుకు తగ్గట్లుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు మూలాలను కదిలించే స్థాయికి వెళ్లిపోయాయని, వీటిని సరిదిద్దడానికి రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి విభేదాలను పక్కన పెట్టాలని సూచించారు. తాము కూడా రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ప్రజలకు ఇబ్బందులని తొలగించాలని కూటమి కట్టామని గుర్తు చేశారు. తాను రివ్యూస్ చేస్తున్నప్పుడు గతంలో చాలా ఆర్థిక అక్రమాలు రూల్ బుక్ పాటించకుండా చేసినవి దృష్టికి వచ్చాయని అన్నారు పవన్ కల్యాణ్. ప్రజలను గత ప్రభుత్వం చాలా ఇబ్బందులు పెట్టిందని విమర్శించారు. రెవెన్యూ అధికారుల ద్వారా సినిమా టిక్కెట్లు అమ్మించడం, ఇసుక దోపిడి, ఇంకా అనేక అక్రమాలు కూడా అధికారుల ద్వారా సాగించిందని తెలిపారు. తాము అధికారంలో లేనప్పుడు సామన్యుడిలా బయట నుండి చూసినప్పుడు ఆశ్చర్యం అనిపించేదని, ఇంత మంది ఐఏఎస్ అధికారులు, సీనియర్ బ్యూరోక్రాట్స్ ఉన్నా

మిగతా 2లో



## ఐపీసీ సెక్షన్ 498ఏ చట్టంతో కక్ష సాధింపు

- దుర్వినియోగమవుతుందన్న సుప్రీం కోర్టు దుర్వినియోగం చేస్తున్నారు
- అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- భర్త, అతని కుటుంబంపై కక్ష సాధింపు చర్యలు
- తప్పుడు కేసులు పెడుతున్నారని ధర్మాసనం ఆగ్రహం
- ఓ కేసు విషయంలో తెలంగాణ హైకోర్టు తీరును తప్పుబట్టిన సుప్రీం

**న్యూఢిల్లీ:** అత్తవారింట్లో భర్త, అతని కుటుంబ సభ్యుల వేధింపుల నుంచి మహిళలకు రక్షణ కల్పించడం కోసం ఉద్దేశించిన చట్టాన్ని దుర్వినియోగపరుస్తున్నారని సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భర్తపై, అతని కుటుంబంపై వ్యక్తిగత కక్ష సాధించడం కోసం 498 ఏ సెక్షన్ కింద తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడింది. పోలీసులు, యంత్రాంగం ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, వ్యక్తిగత కక్ష సాధింపులకు అవకాశం ఇవ్వకూడదని పేర్కొంది. ఈమేరకు తెలంగాణకు సంబంధించిన ఓ కేసు విచారణలో భారత అత్యున్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

**తెలంగాణ హైకోర్టును తప్పుపట్టిన సుప్రీం ధర్మాసనం..**

వివాహాన్ని రద్దు చేయాలని తాను కోర్టుకెక్కితే భార్య తనపై వేధింపుల కేసు పెట్టిందని, తప్పుడు ఉద్దేశంతో

మిగతా 2లో

## అదే మనకు శ్రీరామ రక్ష

**- సీఎం చంద్రబాబు**

- జిల్లా కలెక్టర్లతో ఏపీ ప్రభుత్వ సమావేశం
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలెక్టర్లకు దిశానిర్దేశం
- హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలన్న చంద్రబాబు




**అమరావతి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్లు, కార్యదర్శులు, మీడియా ప్రతినిధులకు నమస్కారాలు అంటూ ప్రసంగం ప్రారంభించారు. ప్రభుత్వ విజన్ ను ఎప్పటికప్పుడు తెలియజేయడం, ఇప్పటివరకు చేసిన పనులను సమీక్షించుకోవడానికి ఈ కలెక్టర్ల సమావేశాలు ఉపయోగపడుతుంటాయని వెల్లడించారు. "పెద్దగా సమస్యలు లేని రాష్ట్రంలో పాలన ఏమంత కష్టంగా ఉండదు. కానీ, రాష్ట్రంలో ఒక విధ్వంసం జరిగిన తర్వాత, దాన్ని పునర్ నిర్మాణం చేసేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ దిశగా రెండోసారి కలెక్టర్లతో సమావేశమై సమీక్షించుకుంటున్నాం. పవన్ కల్యాణ్ గారు చెప్పినట్టు... ఇటీవల ఎన్నికలకు ముందు మేం అందరం ఒక్కొక్కరం ఒక్కో అనుభవాన్ని

మిగతా 2లో

# పార్లమెంట్‌లో రచ్చ

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సజావుగా సాగే పరిస్థితి కనిపించడం లేదు. అధికార, విపక్షాల ధోరణితో ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా సభలు వాయిదా పడుతున్నాయి. బుధవారం సైతం ఇదే పరిస్థితి పునరావృతమైంది. లోక్‌సభ పలుమార్లు వాయిదా పడింది. తొలుత డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చట్ట సవరణపై జరిగిన చర్చలో తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ మాట్లాడారు. కోవిడ్ విపత్తు సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సహకరించలేదని ఆరోపించారు. బెనర్జీ వ్యాఖ్యలను కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తప్పుపట్టారు. ఆయనపై బెనర్జీ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ చెప్పారు. ఈ సమయంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరగడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు. సభ పునఃప్రారంభమైన తర్వాత అధికార, విపక్షాల మధ్య అరుపులు కేకలు చోటుచేసుకోవడంతో సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. పునఃప్రారంభమైన తర్వాత జార్జిసోరోస్%-%కాంగ్రెస్ బంధంపై రగడ జరగడంతో సభ సాయంత్రం 5 గంటల వరకు వాయిదాపడింది. సభ ప్రారంభమైనా గొడవ సద్దుమణగలేదు. దీంతో సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ చెప్పారు. మణిపూర్‌లో హింసాకాండ యథేచ్ఛగా కొనసాగుతోందని, మానవతా సంక్షోభం నెలకొందని లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుడు గౌరవ్ గొగోయ్ జీరో అవర్‌లో పేర్కొన్నారు. మణిపూర్ అంశంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

### రైల్వే సవరణ బిల్లుకు ఆమోదం

రైల్వే చట్టాలను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైల్వే సవరణ బిల్లు%-%2024ను లోక్‌సభలో ఆమోదించారు. ఈ బిల్లుపై జరిగిన చర్చకు రైల్వే మంత్రి వైష్ణవ్ సమాధానమిచ్చారు. ఈ బిల్లుతో రైల్వే శాఖను ప్రైవేటీకరిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

### రాజ్యసభలో నిరసనలు, నినాదాలు

ధన్‌ఖడ్‌పై విపక్షాలు అవిశ్వాస తీర్మాన నోటీసు ఇవ్వడంతోపాటు సోరోస్ వ్యవహారంపై పార్లమెంట్ ఎగువ సభలో బుధవారం దుమారం రేగింది. ఉదయం సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు నినాదాలు ప్రారంభించారు. చైర్మన్ ధన్‌ఖడ్‌పై తాము ఇచ్చిన అవిశ్వాస తీర్మాన నోటీసుపై చర్చించాలని పట్టుబట్టారు. దాంతో ధన్‌ఖడ్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ పునఃప్రారంభమైన తర్వాత కేంద్ర మంత్రి నడ్డా మాట్లాడారు. దేశాన్ని అస్థిరపర్చడానికి కాంగ్రెస్ పార్టీ జార్జి సోరోస్‌తో చేతులు కలిపిందని ఆరోపించారు. సోరోస్‌తో కాంగ్రెస్ పెద్దల సంబంధాలపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.



విపక్షాలు చర్చకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు విదేశీ శక్తుల చేతుల్లో పావులుగా మారారని ధ్వజమెత్తారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ధన్‌ఖడ్‌పై రాజకీయ విమర్శలు చేయడం ఏమిటని ప్రతిపక్షాలపై నడ్డా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లో నిల్చొని నడ్డాకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అధికార పక్ష ఎంపీలు కాంగ్రెస్ తీరుపై మండిపడుతూ నినాదాలు చేశారు. తీవ్ర గందరగోళం నెలకొనడంతో సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు ధన్‌ఖడ్ ప్రకటించారు.

### వినూత్న నిరసన

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సజావుగా సాగకపోవడం, తాము లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం చర్చించకపోవడంపై విపక్ష ఎంపీలు వినూత్న రీతిలో నిరసన వ్యక్తంచేశారు. బుధవారం పార్లమెంట్ ప్రాంగణంలో బీజేపీ ఎంపీలకు జాతీయ జెండాలు, గులాబీలు అందజేసి స్వాగతం పలికారు. తమ డిమాండ్లపై దృష్టి పెట్టాలని, కీలకమైన అంశాలపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చ జరిగేలా సహకరించాలని అధికార పక్ష సభ్యులకు విజ్ఞప్తి చేశారు. లోక్‌సభలో విపక్షనేత అయిన రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో అటుగా వస్తున్న రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కార్డు రూపంలోని జాతీయ జెండాను స్వయంగా అందజేశారు. రాహుల్, ప్రియాంకా గాంధీతోపాటు డీఎంకే, జేఎంఎం, సీపీఐ, సీపీఎం తదితర పార్టీల ఎంపీలు పార్లమెంట్ మకరద్వారం మెట్ల వద్ద జెండాలు, గులాబీలు చేతబూని నిరసన తెలిపారు. 'దేశాన్ని అమ్మేయకండి' అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు. అదానీ గ్రూప్ అక్రమాలపై పార్లమెంట్‌లో చర్చించాలని విపక్షాలు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీంతో ప్రతిపక్ష సభ్యులు నిత్యం పార్లమెంట్ ప్రాంగణంలో వినూత్న రీతుల్లో నిరసన వ్యక్తం చేస్తుండటం తెల్సిందే.

## దేశానికి వినూత్న ఆవిష్కరణలు అందించాలి

ఏ పంట వేసుకోవాలి, చీడపీడల నివారణ, అధిక దిగుబడి కోసం ఏ పురుగుల మందులు, ఏ ఎరువులను వాడాలి.. పంట కొనుగోళ్లకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమీపంలోని కొనుగోలు కేంద్రాల వివరాలు.. తదితర సమాచారాన్ని అన్ని భాషల్లో ఆయా యాప్‌లు, వెబ్‌సైట్లల్లో అందుబాటులోకి తెస్తున్నారు. ఐఐటీ–హెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ.. రైతును లాభసాటిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణలు రూపొందుతున్నాయన్నారు. విద్య, పరిశ్రమల భవిష్యత్తు, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు విద్యార్థులను ప్రోత్సహించడమే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ హ్యాకథాన్‌లో ప్రతిభ కనబర్చిన మొదటి నాలుగు టీమ్‌లను ఎంపిక చేసి ఒక్కో టీమ్‌కు రూ.లక్ష నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేయనున్నట్లు వెల్లడించారు. దేశానికి వినూత్న ఆవిష్కరణలు అందించాలి వినూత్నంగా ఆలోచించే యువత, సాంకేతికపరమైన శక్తి సంపత్తులే భారత్ బలాలని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు.



## ఏజెన్సీని వణికిస్తున్న చలి

వారం రోజులుగా తుఫాను ప్రభావంతో ఉష్ణోగ్రతలు కొద్దిగా పెరిగినా బుధవారం నుంచి ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలను చలి వణికిస్తోంది. ఏజెన్సీ మండలాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలోని భీంపూర్ మండలం అర్లి(టి)లో అత్యల్పంగా 8.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ రూరల్‌లో 9.1 డిగ్రీలు, తలమడుగులో 9.4, బేలలో 9.5, నేరడిగొండలో 9.6, మావల, ఆసిఫాబాద్ జిల్లా సిర్పూరు(యు)లో 9.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే, కెరమెరి మండలంలో 10.5, తిర్యాణిలో 11, ఆసిఫాబాద్‌లో 12, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 13.2, గంభీరావుపేటలో 13.5, వీర్నపల్లి 13.9, బోయినపల్లిలో 14.0 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో మారుమూల ప్రాంతాల ప్రజలు చలికి వణికి పోతున్నారు. ముఖ్యంగా రైతులు, రైతు కూలీలు, మున్సిపల్ కార్మికులతో పాటు వసతి గృహాల్లోని విద్యార్థులు చలి తీవ్రతతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# ఉదయం మనోజ్.. రాత్రి విష్ణు

**రాచకొండ సీపీ ఎదుట హాజరైన మంచు మోహన్‌బాబు కుమారులు**

**గంటన్నర చొప్పున విచారణ..**
**మంచు టౌన్‌షిప్ వ్యవహారంపై వివరణ తీసుకున్న కమిషనర్**

**ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హోదాలో ఇద్దరినీ బైండోవర్ చేసిన సీపీ.. శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దని ఆదేశం**

**మంచు టౌన్‌షిప్ నుంచి బౌన్సర్లు, బయటి వ్యక్తులను పంపేసిన పోలీసులు**



మంచు మోహన్‌బాబు కుటుంబంలో గొడవలు, పరస్పర ఫిర్యా దులు, జల్‌పల్లిలోని మంచు టౌన్ షిప్‌లో మూడు రోజు లుగా చోటు చేసుకున్న ఘటనలపై రాచకొండ పోలీసు కమిషనర్ సుదీర్‌బాబు బుధవారం మోహన్‌బాబు కుమారులు, సినీనటులు మనోజ్, విష్ణులను విచారించారు. ఉదయం మనోజ్, రాత్రి విష్ణు నేరేడ్‌మెట్ పోలీసు కమిషనర్ కార్యాలయానికి వచ్చారు. పోలీసు కమిషనర్ స్యుదీర్‌బాబు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ హోదాలో వారిని విచారించారు. దాదాపు గంటన్నర చొప్పున వారిని ప్రశ్నించారు. మూడు రోజులుగా జరుగుతున్న ఘటనలతో జల్‌పల్లిలో ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగే పరిస్థితులు ఏర్పడ్డాయని స్పష్టం చేశారు. ఇలాంటి పరి స్థితి మరోసారి నెలకొనకుండా ఉండాలంటే.. చట్టానికి లోబడి వ్యవహరించాలని వారికి స్పష్టం చేశా రు. మంచు టౌన్‌ప్ పరిసరాల్లో శాంతియుత వాతావరణానికి ఆటంకం కలిగించొద్దని ఆదేశించా రు. ఈ మేరకు మనోజ్, విష్ణు ఇద్దరూ ఏడాది పాటు అదనపు జిల్లా మేజిస్ట్రేట్, సీపీ స్యుదీర్‌బాబు ఆదేశాలకు కట్టుబడి ఉంటామని విడివిడిగా బాండ్ రాసి ఇచ్చారు. రూ.లక్ష చొప్పున పూచీకత్తు చెల్లించారు. ఈ మేరకు మనోజ్, విష్ణులను పోలీసులు బైండోవ ర్ చేశారు. ఏడాది పాటు ఈ బైండోవర్ నిబంధన లను పాటించాలని, ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు స్పష్టం చేశారు.

### బౌన్సర్లు, బయటి వ్యక్తులను పంపేసిన పోలీసులు

హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం మంచు టౌన్‌షిప్‌లోని బౌన్సర్లు, బయటి వ్యక్తులను పహాడీషరీఫ్ పోలీసులు బయటికి పంపించారు. మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంతరెడ్డి, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డిల పర్యవేక్షణలో భద్రత చర్యలు చేపట్టారు. ఆ నివాసంలో కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సహాయకులు మాత్రమే ఉండాలన్నారు. బయటివారు ఎవరూ ఉండకుండా చర్యలు చేపట్టారు. అనంతరం ప్రతి రెండు గంటలకు ఒక సారి ఆ ప్రాంతంలో భద్రత పరిస్థితిని సమీక్షించారు.

### మోహన్‌బాబు సహాయకుడు వెంకట కిరణ్ అరెస్ట్

మంచు మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం పహాడీషరీఫ్ పోలీసులు వెంకట కిరణ్‌ను అరెస్ట్ చేశారు. ఆదివారం తనపై జరిగిన దాడికి సంబంధించి సీసీ కెమెరా ఫుటేజీల హార్డ్‌డిస్క్‌లు ఎత్తుకెళ్లారంటూ వెంకట కిరణ్‌పై మనోజ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మోహన్‌బాబుకు వెంకట కిరణ్ సహాయకుడని సమాచారం. మరోవైపు మంగళవారం రాత్రి మోహన్‌బాబు ఇంటి వద్ద పలువురు జర్నలిస్ట్‌లపై దాడి ఘటనకు సంబంధించి.. బుధవారం ఉదయం మంచు టౌన్‌షిప్ ముందు జర్నలిస్టులు ఆందోళన చేశారు. మోహన్‌బాబును వెంటనే అరెస్ట్ చేయాలని డిమాం డ్ చేశారు. ఇంట్లోనే ఉన్న మనోజ్ బయటికి వచ్చి జర్నలిస్ట్‌ల ఆందోళనకు మద్దతు తెలిపారు.

### అంతా ఆ ఇద్దరే చేస్తున్నారు: మనోజ్

"మా నాన్న దేవుడు.. కానీ ఈ రోజు చూస్తున్న నాన్న కాదు. నాపై మా అన్న విష్ణు, అతడి అనుచరుడు విజయ్ లేనిపోనివి మా నాన్నకు నేర్పుతూ నన్ను విలన్‌గా చిత్రీకరించారు. నా వ్యక్తిగత జీవితంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. నేను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకోవడంలో తప్పేముంది. నాన్న చెప్పిన అన్ని పనుల కోసం గొడ్డులా కష్టపడ్డాను. ఒక్క రూపాయి కూడా అడగట్లేదు.."అని మంచు మనోజ్ పేర్కొన్నారు.



## కేజీబీవీ విద్యార్థినులకు అస్వస్థత

**జగిత్యాల జిల్లా సారంగాపూర్‌లో ఘటన**

**ఆస్పత్రిలో చికిత్స.. ప్రమాదం లేదన్న వైద్యులు**

జగిత్యాల: జగిత్యాల జిల్లా సారంగాపూర్ కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు బుధవారం అస్వస్థతకు లోనయ్యారు. ఉదయం పూట ఆడుకుంటున్న సమయంలో కేజీబీవీ సమీపంలోకి ఒక అంబులెన్స్ రాగా.. విద్యార్థినులు ఆందోళనతో స్పృహ తప్పారు. వీరిలో పదో తరగతి చదువుతున్న మమత, కృష్ణవేణి, వైశాలి, ప్రథమ సంవత్సరం చదువుతున్న నిహారిక, 7వ తరగతి చదువుతున్న తేజస్విని, 9వ తరగతి చదువుతున్న మమత మొత్తం ఆరుగురు విద్యార్థినులు ఉన్నారు. గ్రహించిన సిబ్బంది సారంగాపూర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు జగిత్యాలలోని జనరల్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. జగిత్యాల వైద్యులు బాలికలకు చికిత్స నిర్వహించి ప్రమాదం ఏమీ లేదని, విద్యార్థులు టెన్షన్‌కు లోనై ప్యానిక్ కావడంతో ఇబ్బందులకు గురయ్యారని చెప్పారు. ఒకరోజు అబ్జర్వేషన్‌లో ఉంచుతామని, ఇబ్బందులు లేకుంటే డిశ్చార్జి చేస్తా మని వెల్లడించారు. సారంగాపూర్ మండల కేంద్రం అటవీ ప్రాంతం కావడంతో అక్కడ చలితీవ్రత ఎక్కువ కావడం.. హాస్టల్‌లో దుప్పట్లు లేకపోవడంతో విద్యార్థులు చలికి తట్టుకోలేక ఇబ్బందులకు గురైనట్లు తెలుస్తోంది. ఆస్పత్రిలో కాలం చెల్లిన మందులు: కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా తయారైంది జగిత్యాల మాతాశిశు సంక్షేమ కేంద్రం పరిస్థితి. విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. అయితే అక్కడ కాలం చెల్లిన మందులు బయటపడ్డాయి. విద్యార్థులకు ఇవే గ్లూకోజ్‌లు పెట్టారా అన్నది సందిగ్ధంలో ఉంది. వైద్యులు మాత్రం ఇవ్వలేదని చెబుతున్నారు. విద్యార్థులు అస్వస్థతకు లోనుకావడంతో ఎంఈవో కిశోర్, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత, ఆస్పత్రి ఆర్‌ఎంవో విజయ్‌రెడ్డి పరిస్థితిని పరిశీలిస్తున్నారు.

## 'చేతి'కి ఓటేస్తే.. చేతగాని సీఎంను రుద్దారు

అస్తిత్వాన్ని కూడా దెబ్బతీస్తోందని ఆరోపించారు. సీఎం మతిలేని నిర్ణయాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రగతిపథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం.. ఇప్పుడు అధోగతి పాలవుతుంటే కాంగ్రెస్ పెద్దలు తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి కేటీఆర్ బుధవారం బహిరంగ లేఖ రాశారు. లేఖలో కేటీఆర్ పేర్కొన్న అంశాలు ఆయన మాటల్లోనే..

"విషమే తప్ప విషయం లేని సీఎం చేతిలో ఏడాది పాలనలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతున్నా కాంగ్రెస్ ప్రేక్షక పాత్ర వహిస్తోంది. కాంగ్రెస్‌ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేలిపోయింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యో గాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులతో ఫొటోలకు పోజులు కొట్టి అడ్రస్ లేకుండా పోయిన మీరు కూడా కాంగ్రెస్ చేసిన మోసంలో భాగస్వాములేనని యువత బలంగా నమ్ముతోంది. ఎన్నికల ప్రచారంలో ఆడబిడ్డలకు అరచేతిలో వైకుంఠం చూపించి నిలువునా మోసం చేశారు. హైడ్రా, మూసీ పేరిట నిరుపేదలకు నిలువ నీడ లేకుండా చేసిన పాపం మీ కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా తలుపుతట్టే ఏకైక గడపగా తెలంగాణ భవన్ నిలిచింది.

### ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే అరెస్టులు..

ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్టుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోంది. అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రజాధనాన్ని లూటీ చేసిన సర్కారుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చీకటి చరిత్రను లిఖించింది. తెలంగాణ తల్లి దివ్య స్వరూపాన్ని అవమానించి, ప్రజలపై కాంగ్రెస్ తల్లిని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. సచివాలయం, అమరవీరుల స్తూపం మధ్య తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని బలవంతంగా ప్రతిష్టించారు. రేవంత్ చేసిన కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం. అసలైన తెలంగాణ చరిత్ర, సంస్కృతిని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపైన, తెలంగాణ సమాజంపైన ఉంది.

## భూబదిలీ కాగానే వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులు

తొలుత వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించినట్టు పేర్కొన్నారు. ఏపీలోని భోగాపురం విమానాశ్రయాన్ని 2026 జూన్ నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.

### బెదిరింపు కాల్స్‌పై చర్యలకు చట్ట సవరణ

దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో బాంబులు పెట్టామంటూ కాల్స్ చేస్తున్న ఘటనలు తీవ్రమైన నేపథ్యంలో, అలాంటి ఫోన్‌కాల్స్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్ట సవరణ చేయనున్నామని మంత్రి వెల్లడించారు. ఫేక్ కాల్స్ విమాన ప్రయాణాలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్న వారికి జైలు శిక్షతోపాటు జీవితాంతం విమానాల్లో ప్రయాణించే వీలు లేకుండా చట్టాన్ని సవరించాలని యోచిస్తున్నామని చెప్పారు. ఇందుకు భారత పౌరవిమానయాన చట్టం 1982కు సవరణలు ప్రతిపాదించామని, దీనిపై మంత్రివర్గ స్థాయిలో విస్తృత చర్చ జరుగుతోందని, అభిప్రాయ సేకరణ తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు.

### దేశంలో కొత్తగా మరో 50 విమానాశ్రయాలు

పదేళ్ల కాలంలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 158కి పెరిగిందని, మరో 50 విమానాశ్రయాల నిర్మాణానికి ప్రతిపాదిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. 'పెరుగుతున్న విమాన ప్రయాణికుల రద్దీకనుగుణంగా ప్రస్తుతం దేశంలో ఉన్న 800 విమానాలకు అదనంగా మరో 1,100 విమానాలు అందుబాటులోకి వచ్చే అవకాశముంది. మన విమానాశ్రయాలు ఈ ఏడాది అక్టోబర్‌లో 5.3 శాతం వృద్ధిని నమోదు చేశాయి. గత ఏడాది ఇదే నెలలో 1.26 కోట్ల మంది విమాన ప్రయాణం చేయగా, ఆ సంఖ్య ఈ ఏడాది అదే నెలలో 1.36 కోట్లుగా నమోదైంది'అని పేర్కొన్నారు. విమానాశ్రయాల్లో ప్రయాణికుల భద్రత, సులభతర ప్రయాణ ఏర్పాట్లు, అన్నిచోట్ల జాప్యాన్ని నివారించటమే ప్రధాన లక్ష్యంగా హైదరాబాద్ విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఎయిర్‌పోర్టు ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ భారత విమానయాన రంగంలో ఓ మైలురాయి అని మంత్రి పేర్కొన్నారు. జీఎమ్మార్ ఎయిర్‌పోర్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సౌత్‌చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ కిషోర్ మాట్లాడుతూ ఏఐ ఆధారితంగా పనిచేసే కొత్త కేంద్రం ఇటు ప్రయాణికుల భద్రతను మెరుగుపరచటంతోపాటు వారికి మెరుగైన ప్రయాణ అనూభూతిని కలిగిస్తుందన్నారు. 40 రకాల అంశాలను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ ఆధారంగా మానిటర్ చేసే వేగంగా, తనకు తానుగా నిర్ణయాలు తీసుకొని ఏరకంగానూ ప్రయాణ సమయంలో అనవసరపు జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ వ్యవస్థను జీఎమ్మార్ విమానాశ్రయాలన్నింటిలో త్వరలో ప్రారంభిస్తామన్నారు. జీఎమ్మార్ గ్రూపు విమానాశ్రయ విభాగ చైర్మన్ జీబీఎస్ రాజు, పౌర విమానయాన శాఖ కార్యదర్శి వాల్నమ్, జీఎమ్మార్ విమానాశ్రయ ప్రతినిధులు శ్రీనివాస్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. అంతకుముందు, కొత్తగా ప్రారంభించిన కేంద్రాన్ని పరిశీలించిన సమయంలో కేంద్రమంత్రి వెంట రాష్ట్ర రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ ఉన్నారు.

## మీ ఆస్తులు జప్తు చేస్తే తెలిసొస్తుంది

బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ అంటూ కూల్చివేతలకు పాల్పడుతున్నారని మండిపడింది. అయితే, నీటివనరుల సంరక్షణకు తాము వ్యతిరేకం కాదని, అధికారుల తీరునే తప్పుబడుతున్నామని పేర్కొంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని నర్కూడ గ్రామం మంగరాశి కుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఇళ్లను నిర్మించారంటూ అధికారులు ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ సచిన్‌తోపాటు మరో ఇద్దరు వ్యక్తులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు.

### 15 రోజులు సమయమివ్వండి..

అనుమతులు తీసుకుని నిర్మించిన ఇళ్లను కూడా కూలుస్తామని అధికారులు ఈ నెల 4న నోటీసులు అతికించారని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఏడు రోజుల్లో నిర్మాణాలను తొలగించాలని అందులో హెచ్చరించారన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా.. పిటిషనర్ల వాదన వినకుండా.. కూల్చివేతపై ముందుకెళ్లడం చట్టవిరుద్ధమని చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ముందుగా చెరువులు, బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం అక్రమమని తేలితే.. చట్ట ప్రకారం ముందస్తు నోటీసులు జారీ చేయాలని, 15 రోజుల సమయం ఇచ్చి పిటిషనర్ల వాదన కూడా వినాలన్నారు. పిటిషనర్లు వారి వద్ద ఉన్న డాక్యుమెంట్లు, రసీదులను జతచేస్తూ వివరాలు అందజేయాలంటూ జడ్జి విచారణ ముగించారు.

# మీడియాపై సినీనటుడు మోహన్‌బాబు దాడిని ఖండిస్తున్నాము




వార్త మిర్రర్ మల్లాపూర్ డిసెంబర్ 11 : సినీనటుడు మోహన్ బాబు ఇంట్లో జరుగుతున్న వివాదాలను కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులు టివి9 రిపోర్టర్ రంజిత్, మరో జర్నలిస్టు సూర్యం పై మోహన్ బాబు దాడి చేయడాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఖండిస్తుంది. తన కుటుంబం లో తెలెత్తిన వివాదాన్ని పరిష్కరించుకోవడం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన నేపథ్యంలో వార్త కవరేజ్ కు వెళ్లిన జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగడం సమంజసం కాదన్నారు. తన ప్రతాపాన్ని మీడియాపై చూపడం దారుణ మన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబు పై హత్యాయత్నం కేసు నమోదు చేసి, చట్టపరమైన కఠిన చర్యతీసుకోవాలని టియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, జిల్లా అధ్యకుడు శికారి రామకృష్ణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ తరపున ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే దాకా పోరాడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ( హెచ్- 143 ) మల్లాపూర్ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రమేష్, ఉపాధ్యక్షుడు ఉడుగుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి నూనె ఆంజనేయులు, కార్యదర్శి మోర సతీష్, క్యాషియర్ పెంబి మహేష్ , జిల్లా సెక్రటరీగా మల్లాపూర్ మండల సీనియర్ పాత్రికేయులు రుద్ర రాంప్రసాద్, గౌరవ అధ్యక్షులు సుతారి కృష్ణమాచారి, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, కల్వకోట చంద్ర ప్రకాష్, గోడికె రాజు,జిల్లా సెక్రెటరీ కనుక సంజీవ్, సభ్యులు ఆదరి రాజేందర్, ఆకుతోట నరసయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో ఘనంగా అయ్యప్ప మాలధారుల సామూహిక గిరి ప్రదక్షిణ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధారణ భక్తులు బుధవారం ఘనంగా గిరి ప్రదక్షిణ చేపట్టారు. అయ్యప్ప మాలధారుల సామూహిక గిరి ప్రదక్షిణ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధారణ భక్తులు బుధవారం ఘనంగా గిరి ప్రదక్షిణ చేపట్టారు. ఈ సందర్భంగా వీరికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కరరావు స్వాగతం పలికారు. ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో వేలాదిగా అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి, నరసింహ స్వామి వారి నామాలతో యాదగిరిగుట్ట పరిసరాలు మార్మోగాయి. గిరి ప్రదక్షిణ చేపట్టిన భక్తులు వేలాదిమందిగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని సంతోషం వ్యక్తం చేశారు. వేలాదిమందిగా వచ్చిన అయ్యప్ప స్వామి భక్తులకు ఎట్లాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు ఏర్పాటు చేయగా, ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు

# నిషేధిత గుట్కా పట్టివేత



కల్వకుర్తి,డిసెంబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో సుమారు రెండు లక్షల విలువ చేసే నిషేధిత గుట్కాని పట్టుకున్నట్లు కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో తెలిపారు.వివరాల్లోకి వెళితే బుధవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, మరియు కల్వకుర్తి డీఎస్పి పి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నాగార్జున,సబ్ఇన్స్పెక్టర్ జి.మాధవరెడ్డి మరియు సిబ్బందితో కలిసి కల్వకుర్తి పట్టణం లోని హైదరాబాద్ చౌరస్తా లో వాహనాల తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ చౌరస్తా వైపు నుండి వస్తున్న ఒక ఆటోను AP 22 Y 6310 నడుపుతున్న వ్యక్తి పోలీసు వారిని చూసి ఆటోను వెనక్కి తిప్పి వేగంగా పారిపోతుండగా పోలీసు వారు పట్టుకొని డ్రైవర్ ను విచారించగా తన పేరు సిద్ది గారి నరసింహ గ్రామం,కడ్తాల్ మండలం రంగారెడ్డి జిల్లా అని తెలియజేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. అనంతరం ఆటోను తనిఖీ చేయగా ఆటో కు సంబందించి నట్టి డాకుమెంట్స్ సరిగ్గా చూపించలేదు.మరియు ఆటో లో ఎమీ ఉన్నాయని విచారించగా సరియైన సమాదానం రాకపోవడం చేత అందులోని సంచులలో నిషేదిత పొగాకు గుట్కలకు సంబందిన్చినట్టి సంచులు ఉన్నాయని,వాటికి సంబంచిన రషీద్ లు,బిల్లులు ఎటువంటివి చుపించాలేకపోవడం జరిగింది.దాని వలన వాటిని పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించి స్వాధీన పరుచుకొని,డ్రైవర్ సిద్ధిగారి నరసింహ పెంటయ్య ను విచారించగా అతని యజమాని అయిన ఆమనగల్ మండల కేంద్రానికి చెందిన క్రాంతి కుమార్ ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నిషేధించిన గుట్కా బస్తాలను కల్వకుర్తి లోని దుకాణంలలో ఇవ్వడానికి వస్తుండగా పోలీస్ లు పట్టుకోవడం జరిగిందని తెలియజేశారు.



# పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 11:( వార్త మిర్రర్) : మన ప్రియతమ నేత మునుగోడు అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో సీఎం రిఫిల్ ఫండ్ చెక్కు మంజూరు చేయించారు.ఈ నేపథ్యంలో నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన బండమీది దేవేందర్ కు 60000/- రూపాయలు చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి, జల్లా మార్కండేయ, పిట్ట కృష్ణ, దేప ప్రవీణ్ రెడ్డి, గజం సత్యనారాయణ, గజం నర్సింహా, కానుగుల యాదయ్య, దేప ప్రతాపరెడ్డి, సామల రాములు, పెంబళ్ల క్రిష్ణ, నడికుడి లింగయ్య, డాక్టర్ గంజి వెంకటేశ్వర్లు, గజం మధు, బొల్లెపల్లి లక్ష్మణ్, కొత్త విజయ్ కుమార్, గోపరాజు మల్లేష్, నక్క సుందర్, దోర్నాల నర్సింగ్, జోకు స్వామి, గాజుల వెంకటయ్య, దామర్ల వాసు, చిట్టిప్రోలు రమేష్, పిట్ట భాస్కర్, పగిడిమర్రి భావనఋషి, కానుగుల వెంకటేష్, పిట్ట సుధాకర్, రావిరాల సత్యనారాయణ, కర్నాటి ఉమా, గజం ప్రభు, సూరపల్లి హరిబాబు, బాతరాజు లక్ష్మణ్, గంజి కిషోర్, ఆందోజు కర్ణాకర్, బయ్య శేఖర్, కర్నాటి అరవింద్, తదితరులు పాల్గొన్నారు వీరి ఆధ్వర్యంలో చెక్కు పంపిణి చేయడం జరిగినది



## సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం ::: రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ)

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 11 : సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ లపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాయికల్ మండల ప్రెస్ క్లబ్(జేఏసీ)అధ్యక్ష, కార్యదర్శులు వాసరి రవి, కడకుంట్ల జగదీశ్వర్ అన్నారు. మీడియా ప్రతినిధులు, జర్నలిస్టు లపై ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛను అణచివేతకు, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ప్రయత్నంగా పరిగణించబడతాయన్నారు. జర్నలిస్టులు సమస్యలను సమాజానికి అవగాహన కల్పించడంలో,ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనీ,ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అన్నారు. మీడియా స్వేచ్ఛను నిర్భయంగా ప్రోత్సహించేందుకు, జర్నలిస్ట్ ల హక్కులను సంరక్షించేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటనపై దర్యాప్తు జరిపి, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.సినీ పరిశ్రమ, ఇతర ప్రముఖులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి, చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సాంస్కృతి కార్యదర్శి రాజు రెడ్డి, సీనియర్ పాత్రికేయులు, నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య,నాగమల్ల శ్రీకర్,గుర్రాల వేణు, ఎండి ముజాఫర్, బొమ్మకంటి వెంకటరమణ,బొంగోని శ్రీనివాస్, పటేల్ నరేందర్ రెడ్డి, ఎండీ. రసూల్, రవి, కార్యవర్గ సభ్యులు కళ్లెం శ్రీనివాస్, ఇమ్మడి విజయ్, లింబాద్రి గౌడ్, తిరుమల శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద బాధితుడు ఓరుగంటి శ్రీశైలం గౌడ్‌కు ర్యాకల చేయూత

### రోడ్డు ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీశైలం గౌడ్ ప్రమాదవశాత్తు హైదరాబాద్ హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోవడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఓరుగంటి శ్రీశైలం గౌడ్ విషయం తెలుసుకున్న, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హాస్పిటల్ చేరుకొని, బాధితుల్ని పరామర్శించారు, రక్షణ సహాయం కింద 5000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి శ్రీశైలం గౌడ్ త్వరగా కోలుకునేలా సరియైన నాణ్యమైన వైద్యాన్ని అందించాలని తెలిపారు, ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనాలపై ప్రయాణాలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్ గౌడ్, బోమ్మరపు బాలరాజ్, పండుగ కిరణ్, గంజి సందీప్, ఎస్.కె యాకూబ్, రాంపల్లి మల్లేష్, ఎస్.కె హైమద్, కోట గోవర్ధన్, ఎస్.కె షరీఫ్, ఓరుగంటి హరికృష్ణ, ర్యాకల నరసింహ, ఉడుత రాజు, ఓరుగంటి కృష్ణ, బిట్కూరి బిక్షపతి, తదితరులు ఓరుగంటి శ్రీశైలం గౌడ్ పరామర్శించిన వారిలో ఉన్నారు



## కీ.శే దోశర్ల సత్యనారాయణ కుటుంబానికి అక్బర్ భాయ్ చేయూత

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థన్ నారాయణపురానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త దోశర్ల సత్యనారాయణ ఇటీవల స్వర్గస్థులు అయ్యారు అ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డి అక్బర్ భాయ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, తన వంతు కర్తవ్యం గా చిరు సహాయాన్ని అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బల్గురి శివ కుమార్, అబనాగోని వంశీ, బల్గురి నవీన్, పెద్దగోని నరేష్, మరియు దోశర్ల బిక్షమయ్య, దోశర్ల కర్ణ, దోశర్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## జర్నలిస్ట్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### నారాయణపురం మండల ప్రెస్ క్లబ్

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 11:( వార్త మిర్రర్) : సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నారాయణపురం మండల ప్రెస్ క్లబ్ కమిటీ వారు తెలిపారు.సంస్థాన్ నారాయణ పూర్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిజంలో ఇది ఒక చీకటి రోజు అని అభివర్ణించారు. ఇకముందు జర్న లిస్టులపై ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వంనిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రేవనపల్లి బుగ్గ రాములు,సింగం కృష్ణ, సోమన బోయిన కృష్ణ కుమార్,చిలువేరు జంగయ్య,చిలుకూరి శ్రీనివాస్,గజం శ్రవణ్,మహ్మద్ కైసర్,దువ్వ నవీన్,ఉప్పుగుల గిరి తదితరులు పత్రిక విలేకరులు,పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

వార్త మిర్రర్ మల్లాపూర్ డిసెంబర్ 11: మల్లాపూర్ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ ప్రారంభించారు. వారితో పాటు జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం మండల అధికారులు, అన్ని పార్టీల నాయకులు, పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నేడు సీఎం కప్ మండలస్థాయి ఎంపిక పోటీలు, 13న అర్బన్‌స్థాయి ఎంపిక పోటీలు





మిర్యాలగూడ, డిసెంబర్ 11 :-(వార్తమిర్రర్ ప్రతినిధి) : తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీలకు గాను జిల్లాస్థాయిలో పాల్గొనే మిర్యాలగూడ మండల, అర్బన్ స్థాయి జట్ల ఎంపిక పోటీల గురించి సన్నాహక సమావేశాన్ని మండల పోటీలకు గాను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. 13 న అర్బన్ స్థాయిలో జరిగే క్రీడల ఎంపిక పోటీల సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, మున్సిపల్ కమిషనర్ ఎండి యూనస్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. మండల ,అర్బన్ స్థాయిలో కబడ్డీ పురుష మహిళా జట్ల ఎంపిక, ఖో ఖో పురుష మహిళా జట్టు, వాలీబాల్ 18 సంవత్సరాల లోపు బాల ,బాలికల జట్లకు ఎంపిక పోటీలు జరుగుతాయని మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ తెలియజేశారు. ఈ ఎంపిక పోటీలకు కావలసిన సదుపాయాలను కల్పించాలని అధికారులను కోరారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొని క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని సకాలంలో హాజరుకావాలని అధికారులు తెలియజేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ హరిబాబు, ఎంఈఓ రావూరి బాలు, ఎస్సై రాంబాబు, కౌన్సిలర్ క్రికెటర్ జానీ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరత్నం ,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏకసభ్య కమిషనర్ కు వినతి పత్రాలు అందజేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి

మిర్యాలగూడ , డిసెంబర్ 11:- (వార్త మిర్రర్) : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వ నియమించిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ శమీమ్ అఖ్తర్ కు బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా ఏకసభ్య కమిషనర్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ కు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి తమ అభిప్రాయలతో కూడిన వినతి పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల, అన్ని మండలాల, గ్రామాల మాల మహానాడు కమిటీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఏకసభ్య కమిషన్ కు వినతి పత్రాలను అందజేశారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగ విరుద్ధం అని తీర్పును వ్యతిరేకిస్తున్నా మని రవి పేర్కొన్నారు. రాజ్యాంగంలోని షెడ్యూల్ కులాలు కల్పించిన 15 శాతం రిజర్వేషన్ పూర్తిగా అంటరానితనం వివక్షతకు దేశ వ్యాప్తంగా ఉన్న 1267 కులాలను ఒకే జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించారు. గతంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన అది చెల్లదని సుప్రీంకోర్టు 2004లో తీర్పు ఇవ్వడం జరిగిందని 341 ఆర్టికల్ ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శాసనసభల్లో, పార్లమెంట్లో 2/3 వంతు మెజార్టీతో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తర్వాత ఎస్సీ వర్గీకరణ చేయాలని గతంలో ఐదుగురితో కూడిన ధర్మాసనం చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో ఎస్సి రిజర్వేషన్లు అమలు చేయాలని, బిజెపి ప్రభుత్వం ఎస్సీల మధ్యలో చిచ్చుపెట్టే విధంగా ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు ద్వారా దొడ్డి దారిలో ఇచ్చిన తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని రవి పేర్కొన్నారు. బొప్పని నగేష్ మాల



మహానాడుతెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్,.దేవరకొండ డివిజన్ మాల మహానాడు అధ్యక్షులు యేకుల సురేష్ తెలిపారు. దేవరకొండ డివిజన్ నుండి మాల మహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఏకుల రాజారావు, మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, డిండి మండల నాయకులు పెరుమాళ్ళ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే మా ప్రథమ లక్ష్యం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ డిసెంబర్ 11:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకుమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అధికారులు, గ్రామస్థులు, నాయకులతో కలిసి బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రధాన స్థానం ఇస్తుందన్నారు. ప్రజా పాలనలో ఇచ్చిన బాధ్యత పూర్తయ్యే వరకు ప్రతీ గ్రామాల్లో సీసీ రోడ్లు ఉండే విధంగా పని చేస్తానని అన్నారు. గ్రామాల్లో కుల, మత పార్టీలకతీతంగా ఒక గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయించి, కమిటీ ద్వారా గ్రామ అవసరాలను తెలుసుకొని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# ఈ నెల 15, 16న మిర్యాలగూడలో జరిగే గ్రూపు -2 పరీక్షలకు 28 కేంద్రాలు.. హాజరు కానున్న 7,911 అభ్యర్థులు

### తహసిల్దార్ హరిబాబు



మిర్యాలగూడ డిసెంబర్ 11:-(వార్తమిర్రర్) : నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో టీజి పిఎస్సి ఆధ్వర్యంలో ఈనెల 15,16న నిర్వహిస్తున్న గ్రూప్- 2 పరీక్షలకు మిర్యాలగూడలో 28 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు బుధవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో సుమారు 7,911 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్టు తెలిపారు ఈనెల 15న ఉదయం10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్ష నిర్వహించనున్నారని తెలిపారు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 2 చరిత్ర, పోలీటి సొసైటీ పరీక్ష ఉంటుందన్నారు. ఈనెల 16న ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ -3 లో ఎకనామి అండ్ డెవలప్మెంట్ పరీక్షను, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్-4 లో తెలంగాణ మూవ్మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్ష నిర్వహించనున్నారని ఆయన తెలిపారు మిర్యాలగూడ పట్టణం, మండలంలో 28 గ్రూప్ -2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరాలను వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలోని విజేత డిగ్రీ కళాశాల, చర్చి బజార్లో గల కెఎల్ఎన్. జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల మెయిన్ బజార్, శస్త్ర హైస్కూల్ జ్యోతి హాస్పిటల్ ఎదురుగా, ఎస్ఆర్డిజి హై స్కూల్ జ్యోతి హాస్పటల్, నారాయణ జూనియర్ కళాశాల జ్యోతి హాస్పిటల్ వద్ద, నారాయణ హై స్కూల్ రెడ్డి కాలనీ నాగార్జున డిగ్రీ పీజీ కళాశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పోస్ట్ ఆఫీస్ సమీపంలో, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సుందర్ నగర్ ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో, శ్రేష్ట హైస్కూల్, విద్యానగర్ (ఆర్యన్ స్కూల్, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యానగర్? శ్రీ చైతన్య హై స్కూల్ హౌసింగ్ బోర్డ్ వెంకటేశ్వర టెంపుల్, కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుంటూరు రోడ్ ఈదులగూడ వద్ద, మిర్యాలగూడ మండలంలో శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ అవంతిపురం, తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల కళాశాల అవంతిపురం మార్కెట్ యార్డ్ సమీపంలో, మిర్యాలగూడ పట్టణం కాకతీయ హై స్కూల్ అశోక్ నగర్ మోర్ సూపర్ మార్కెట్ సాగర్ రోడ్, వాగ్దేవి జూనియర్ కళాశాల రిలయన్స్ ట్రెండ్స్ సమీపంలో, సినాప్సి జూనియర్ కళాశాల అశోక్ నగర్ కరాచీ బేకరీ ఎదురుగా, సాకేత జూనియర్ కళాశాల కె.ఎల్.ఎన్ బాలికల క్యాంపస్ చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద హనుమాన్ పేట, మిర్యాలగూడ మండలంలోని శ్రీ చైతన్య స్కూల్, కేశవ్ నగర్ కాలనీ, రియాన్ బీఈడీ కళాశాల వెంకట్రాది పాలెం, బీసీ గురుకుల బాలికల రెసిడెన్షియల్ స్కూల్ కళాశాల శ్రీనివాస్ నగర్, తెలంగాణ మోడల్ స్కూలు తుంగపహాడ్ పట్టణంలోని శ్రీ గౌతమి జూనియర్ కాలేజ్ టాకా రోడ్డు, ఎస్పిఆర్ స్కూల్ చిల్లాపూర్ చౌరస్తా బైపాస్ రోడ్డు సమీపంలో, శివాని హై స్కూల్, సంతోష్ నగర్, అభ్యాస్ టెక్నో హైస్కూల్ సంతోష్ నగర్ శ్రీ చైతన్య హై స్కూల్ కృష్ణ కాలనీ నియర్ బైపాస్ రోడ్, మీనా ఇంజనీరింగ్ మహిళా కళాశాల రామచంద్ర గూడెం మిర్యాలగూడ లలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తహసిల్దార్ హరిబాబు తెలిపారు, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. గ్రూపు -2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ ఎన్. హరిబాబు కోరారు. స్థానిక కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిర్యాలగూడ పట్టణం, మండలంలోని 28 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు నిర్వహించిన ఒక రోజు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పరీక్షలను బాధ్యతాయుతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో పరీక్షల కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటరమణ, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిఎస్ లకు అవగాహన కల్పించారు.



## లాలాపేట్ దోబీ ఘాట్ పవర్ బోర్డ్ మరమ్మతు పనులను చేయించిన ఆదం సంతోష్‌కుమార్

సికింద్రాబాద్ వార్తా మిర్రర్ డిసెంబర్ 11: సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని తార్నాక డివిజన్ లాలాపేట్ ధోబిఘాట్ లో పనిచేయని బోర్వెల్ కు కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ సొంత నిధులతో మరమ్మతులు పనులు చేయించారు. ఈ సందర్భంగా ధోబిఘాట్ నిర్వహకులు ఆదం సంతోష్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ డివిజన్లో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్రహ్మాజీ, శైలేందర్, శశాంక్, కైసర్, ధనరాజ్, జగన్, భరత్ పాల్గొన్నారు.



## నేడు కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 11 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కొత్తపేట్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం లో హుండీ లెక్కింపు చేపట్టనున్నట్లు ఆలయ ఈ. ఓ.విక్రం,అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ తెలిపారు. ఆలయ ఆవరణలో ఉదయం 10గంటలకు ధర్మకర్తల, అధికారుల, గ్రామ నాయకుల సమక్షంలో హుండీ లెక్కింపు జరుగుతుందని వారు తెలిపారు. అలాగే రాయికల్ పట్టణం లోని ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు మధ్యాహ్నం 2 గంటల కు నిర్వహించనున్నట్లు ఈ. ఓ.తెలిపారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి గిరి దర్శనం చేసుకున్న పుట్టపాక అయ్యప్ప స్వాములు

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 11:( వార్త మిర్రర్) : యాదాద్రి భువనగిరి నారాయణపూర్ మండల కేంద్రంలోని పుట్టపాక గ్రామంఅయ్యప్ప స్వాములు లక్ష్మీనరసింహ స్వామి యాదగిరిగుట్ట గిరి ప్రదక్షణ ముగించుకున్న పుట్టపాక అయ్యప్ప స్వాములు సన్నిధాన బృందం ఈ కార్యక్రమంలో గురుస్వామి కర్నాటి నరసింహ, బొల్లెపల్లి వెంకటేష్, గజం శ్రవణ్ కుమార్, వంగూరి లింగస్వామి గోలి వెంకటేష్,పొట్టబత్తిని అంబదాస్, ఏలే మహేశ్వరం,గూడ యాదగిరి కర్నాటి మంగమ్మ ,కర్నాటి శంకర్ ఉయ్యాల సత్యం, అనుముల చెన్నయ్య దర్శనం చేసుకున్నారు.



## డంపింగ్ యార్డ్ ను అక్కడినుండి తక్షణం తరలించి ప్రజల ఆరోగ్యం కాపాడాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 11:-( వార్త మిర్రర్) : ప్రజలకు ఇబ్బంది కలిగించే డంపింగ్ యార్డును అక్కడ నుంచి తరలించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని రాంనగర్ బంధం వద్ద ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. ఈదులగూడెం, రాంనగర్ బంధం, బాదలపురం, అవంతిపురం, గూడూరు, కిష్టాపురం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు డంపింగ్ యార్డులో ఉన్న పదార్థాలను కాల్చి వేయడం వల్ల వాటి ద్వారా వెలువడే పొగతో వాయు కాలుష్యం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. గతంలో డంపింగ్ యార్డ్ లో తడి పొడి చెత్త వేరువేరుగా చేసి వర్మి కంపోస్ట్ తయారు చేసే వారని కానీ ఇప్పుడు దానిని తయారు చేయకపోవడంతో పాటు వ్యర్థ పదార్థాలను కాల్చి వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మినీ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉందని దానిని ఏర్పాటు చేసి తడి పొడి చెత్తను వేరువేరుగా మార్చి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే వర్మి కంపోస్టు ను తయారు చేయొచ్చని చెప్పారు. దాని ద్వారా వ్యర్థపదార్థాలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. అధికారులు పాలకులు తక్షణమే మినీ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని లేకపోతే డంపింగ్ యార్డును అక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, నాయకులు వాడపల్లి రమేష్, పథాని శ్రీనివాస్ ఉన్నారు.

# కే జి హెచ్ ఉద్యోగాల పేరుతో ఉద్యోగిలు పాత్ర? మోసం

విశాఖపట్నం వార్త మిర్రర్ : విశాఖపట్నం లో కే జి హెచ్ కె.హారిక సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ గా అనే అమ్మాయి పూర్వం, ఇప్పుడు ఆంధ్ర మెడికల్ కాలేజ్ పాతోలజీ డిపార్ట్మెంట్ లో ప్రస్తుతం ఔట్సోర్సింగ్ పనిచేస్తుంది లో అసలు విషయం అప్పుడు ట్రమో కేర్ లో 2013 లో డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఈ మోసం, అవినీతి, బయటపడింది. ఈ స్కాం ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై అప్పటి కేజీ హెచ్ ఉద్యోగ అయిన కే.దక్షిణామూర్తి లేబటెకషియన్ మరియు కూతురైన వీరిద్దరూ కలిసి , కరుకు హారిక ట్రమో కేర్ ల్యాబ్ టెక్నీషియన్ గా జాయిన్ అయింది 2013 లో డాటా ఎంట్రీ వేకెన్సీ ఉన్నదని నమ్మించి మోసం చేసిన రమేష్ చంద్ర అనే వ్యక్తి కే జి హెచ్ ఎంప్లాయ్ తండ్రి కూతురైన హారిక, కరుకు హారిక అనే అమ్మాయి ఆంధ్ర మెడికల్ కాలేజ్ లో ఔట్సోర్సింగ్ లో పాతలజీ డిపార్ట్మెంట్లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తుంది. 2022 నుండి. మోసపోయిన వ్యక్తి పేరు రమేష్ చంద్ర అనే వ్యక్తికి డాటా ఎంట్రీ ఉద్యోగి ఇప్పిస్తానని మోసం చేసిరి, మూడు లక్షలు లంచం కూడా తీసుకోనరు అయినా మరియు. ఈ వివరాలు రమేష్ చంద్ర వ్యక్తి తెలిపిన వివరాలివీ. మల్కాపురం ప్రాంతానికి చెందిన రమేష్ చంద్ర ప్రాంతానికి చెందిన డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని,అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని, నమ్మబలికారు, ఇందుకోసం రమేష్ చంద్ర వద్ద రూ.300000 లక్షలు తీసుకున్నారు . రమేష్ చంద్ర తో తండ్రి కూతుర్లు ఒప్పందం కుదుర్చుకున్నారు కేజీహెచ్ లో ట్రమో కేర్ లో 2013 లో గతంలో జరిగిన నియామకాల సమయంలో అభ్యర్థులకు ఇచ్చిన అపాయింట్మెంట్ ఆర్డర్న్ డూప్లికేట్ చేయించి, ముద్రించాడు. ఈ నకిలీ ఆర్డర్న్ డ్స్ చూపించి, రమేష్ చందర్ కి అపాయింట్మెంట్ ఆర్డర్ ఇస్తారని ఆశపెట్టారు . కరుకు హారిక, మరియు సీనియర్ ఎంప్లాయ్ కె.దక్షిణామూర్తిని ల్యాబ్ టెక్నీషియన్ ఆ సమయంలో డబ్బులు చెల్లించకపో వడంతో ఉద్యోగం ఇస్తారని మోసం చేసిరి , ఇప్పటికీ తనకు రావాల్సిన డబ్బులు అడుగుతున్నందుకు ఇవ్వలేదు. ఈ క్రమంలో ఈ తండ్రి కూతురు ఇద్దరు లేబటెక్నిషన్లో అయినా అతనిని మోసం చేసిరి డబ్బులు తీసుకొని మోసం చేసిరి , 2013 లో ఆ సమయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగానికి




ఇచ్చిన లంచం డబ్బులు అడిగినందుకు గురించి ఆరా తీయడంతో, తండ్రి కూతుర్లు చర్యలు తీసుకోవాలని ఆ బాధితుడు కోరుతున్నాడు,

కే జి హెచ్ సూపెర్డెన్డట్ శివానంద, మరియు శాఖ కలెక్టర్ విశాఖ జిల్లా కలెక్టర్, ఈ మోసాలు పై, ఉద్యోగాలు ఇప్పిస్తానని, దీని మీద చర్యలు తీసుకోవాలని, దృష్టి పెట్టి ఆయన బాధితులతో న్యాయం చేయాలి, కే జి హెచ్ ఉద్యోగిలు పాత్ర? మీద తగిన దర్యాప్తు చేసి, , ఇలాంటి మోసాలెన్నో తండ్రి కూతుర్లు వీరిద్దరి మీద తగిన నాయ్యం, చర్యలు తీసుకోవాలని, బాధితుడు కోరుతున్నాడు

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

దేవరకొండ డిసెంబర్ 11 వార్త మిర్రర్ :: దేవాలయ అభివృద్ధి కోసం నూతన కమిటీ పాలకవర్గం సమన్వయంతో అందరినీ కలుపుకొని సమిష్టి నిర్ణయాలతో ముందుకు పోతామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పానుగంటి మల్లయ్య అన్నారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం గీతా మందిరం నూతనంగా కార్యవర్గం ప్రమాణ స్వీకారం బుధవారం దేవాలయంలో ఎన్నికల నిర్వహణ అధికారులు పంగులూరి లింగయ్య సముద్రాల నరహరి సమక్షంలో పాలకవర్గం ప్రమాణస్వీకారం నిర్వహించారు. దేవాలయ నూతన గౌరవ అధ్యక్షులుగా బిక్కుమల్ల బాల నరసింహ, అధ్యక్షులుగా పానగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శీల వెంకన్న ,కోశాధికారిగా ఇమ్మడి భద్రయ్య తో పాటు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన దేవరకొండ మునిసిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ మాట్లాడుతూ దేవాలయం భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. దేవాలయ నూతన అధ్యక్షులు పానుగంటి మల్లయ్య మాట్లాడుతూ కార్యవర్గం పై ప్రత్యేక బాధ్యత ఉంచి తనను అధ్యక్షులుగా నియమకం చేశారని దేవాలయాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న మాట్లాడుతూ దేవాలయ కళ్యాణమండపంతో పాటు దేవాలయాన్ని నూతనంగా అన్ని హంగులతో నిర్మించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కోశాధికారి ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ దాతల సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని తనను ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో దొడ్డి అశోక్ దేవేందర్ గాజుల ఆంజనేయులు వాస వెంకటేశ్వర్లు నీల



లక్ష్మయ్య రాము చౌహన్ కర్నాటి పురుషోత్తం పోలా శ్రీను చిలువేరు చంద్రమౌళి నాగేశ్వరరావు సోమ నరేందర్ సముద్రాల వెంకన్న వనం జగదీశ్వర్ సముద్రాల ధనయ్య దొడ్డి సుధాకర్ నీలపాండరాయ్య దొడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

కొండమల్లేపల్లి డిసెంబర్ 11 వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా దేవరకొండ లో ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ దేవరకొండ నియోజకవర్గకన్వీనర్ జిల్లా రాములు ఆధ్వర్యంలో.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం దామాయిగూడ మున్సిపాలిటీ లోని రాజీవ్ గృహ కల్ప వద్ద ఓ దుండగుడు బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం నీ దూషిస్తూ కొడుతూ హేళన చేసి వీడియో వాట్సాప్ పెట్టి నా వ్యక్తి పైన రాజా ద్రోహం కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈరోజు నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రం పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్.ఓ. గారికి కంప్లీట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా.బుర్రి వెంకన్న, జిల్లా నాయకులు ధర్మపురం శీను డివిజన్ నాయకులు ఆడెపు శోభన్ కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్ కందుల చంటి వసుకుల అనిల్ అనేపాక సంజీవ తదితరులు పాల్గొన్నారు ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం డా. బుర్రి వెంకన్న మాట్లాడుతూ ప్రపంచం ఏదో రాజ్యాంగ నిర్మాత స్త్రీల హక్కుల పరిరక్షకుడు ప్రజాస్వామ్యవాది ప్రధమ న్యాయశాఖ మంత్రి అయినటువంటి మహోన్నతమైన వ్యక్తి విగ్రహం పట్ల గుర్తు తెలియని వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విమాన పరుస్తూ విగ్రహం పైన దాడి చేసి విగ్రహం ముఖంపై కొడుతూ నీ జాతి నీచంగా మాట్లాడుతూ అవమానం పరిచిన



ఈ దుండగన్నీ పై చట్టరీత్యా రాజ ద్రోహం కేసు నమోదు చేసి అతని ఆచూకీ తెలుసుకొని కఠినంగా శిక్షించాల్సిందిగా ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా అన్నారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నాయకులు పాల్గొనడం జరిగింది




## టయోటా కమ్రీ నయా వెర్షన్ ప్రారంభ ధర రూ.48 లక్షలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టయోటా..దేశీయ మార్కెట్లోకి మరో మాడల్ను విడుదల చేసింది. 2025 టయోటా కమ్రీ నయా వెర్షన్ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ధర రూ.48 లక్షలుగా నిర్ణయించింది. డిజైన్, అప్గ్రేడ్ ఫీచర్లతో తీర్చిదిద్దిన ఈ మాడల్ స్కోడాకు చెందిన మాడల్కు పోటీగా విడుదల చేసింది. 12.3 ఇంచుల టచ్స్క్రీన్, వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్ప్లే, యూఎస్బీ, సీ-టైప్ చార్జింగ్ పాయింట్స్, వైర్లెస్ చార్జింగ్, జేబీఎల్ 9 స్పీకర్ ఆడియో సిస్టమ్, 4జీ కనెక్టివిటీతో వై-ఫై, 2.5 లీటర్ల హైబ్రిడ్ ఇంజిన్తో తయారు చేసింది.




## రాయ్పూర్-హైదరాబాద్ మధ్య స్టార్ ఎయిర్ఫ్లైట్

ముంబై, డిసెంబర్ 11: ప్రాంతీయ విమానయాన సంస్థ స్టార్ ఎయిర్..హైదరాబాద్, లక్నోలకు రాయ్పూర్, ఝర్సుగూడ రూట్లలో విమాన సర్వీసులు ప్రారంభించబోతున్నది. జనవరి 1 నుంచి ఈ సర్వీసులు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో భాగంగా ఈ నూతన సర్వీసును ప్రారంభించబోతున్నట్లు, దీంతో మొత్తం రూట్ల సంఖ్య 24కి చేరుకున్నట్లు తెలిపింది.



## వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయంలో పూజా కార్యక్రమం

విశాఖపట్నం వార్త మిర్రర్ మద్దిలపాలెంలో కార్యాలయ ప్రారంభోత్సవానికి దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ హాజరయ్యారు.లి విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి శ్రీ గుడివాడ అమర్నాథ్ తో కలిసి శాసనమండలి సభ్యురాలు శ్రీ వరుదు కళ్యాణి, ఇతర మాజీఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,ఇతర ప్రజా ప్రతినిధులు తో కలసి శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొన్నారు.




## రాష్ట్ర షెడ్యూల్ కులాల ఏకసభ్య విచారణ కమిషన్కు వినతిపత్రం

దేవరకొండ డిసెంబర్ 11 వార్త మిర్రర్ :: నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల ఏక సభ్య విచారణ కమిషన్ షెడ్యూల్ కులాల్లో ఉప వర్గీకరణ వివరణ కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు విచ్చేసిన డాక్టర్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ ని కలిసి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ మాదిగ వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ముదిగొండ ఎల్లేష్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం చరిత్ర త్మకమైన తీర్పును గౌరవిస్తూ దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని అన్నారు, భారతదేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వల్ల కొన్ని వర్గాలు మాత్రమే అభివృద్ధి చెందాయని అన్నారు, 341ఆర్టికల్ సవరించి వర్గీకరణ చేయలని అనేక పోరాటాలు దండోరా ఉద్యమం నిర్వహించింది అని అన్నారు,కొన్ని వర్గాలు తీసుకున్న నిర్ణయాల వల్లనే తమ హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు.అందులోనే భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిగలకు ఉద్యోగ రాజకీయ ఆర్థిక అంశాలలో అన్యాయం జరిగింది అని ఎస్సీ వర్గీకరణ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలని వారు కోరారు.




## కోక్ బాట్లింగ్లో జుబిలెంట్కు వాటా రూ.10వేల కోట్లతో 40 శాతం కొనుగోలు?

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: గ్లోబల్ బేవరేజ్ దిగ్గజం కోకా-కోలా.. తమ భారతీయ బాట్లింగ్ వ్యాపార విభాగం హిందుస్థాన్ కోకా-కోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్సీసీబీఎల్)లో 40% వాటాను జుబిలెంట్ భారతీయ గ్రూప్నకు అమ్మేస్తున్నట్టు బుధ వారం ప్రకటించింది. ఈ డీల్ విలువ దాదాపు రూ.10,000 కోట్లని తెలుస్తుండగా, జుబిలెంట్ బేవరేజెస్ లిమిటెడ్ కొంటున్నది. కాగా, హెచ్సీసీబీఎల్కు దేశవ్యాప్తంగా 13 ఫ్యాక్టరీలున్నాయి. 8 బ్రాండ్లలో 37 రకాల ఉత్పత్తులను తయారు చేసి అమ్ముతున్నది. ఇక ప్రపంచవ్యాప్తంగా కోకా-కోలాకు భారత్ ఐదో అతిపెద్ద మార్కెట్గా ఉన్నది. ఈ లావాదేవీ ద్వారా వచ్చే నిధులను దేశీయంగా హెచ్సీసీబీఎల్ మార్కెట్ బలోపేతానికి కోకా-కోలా వాడుకోబోతున్నట్టు సమాచారం. ఈ లావాదేవీకి రెగ్యులేటర్ల అనుమతులు రావాల్సి ఉన్నది. మరోవైపు జుబిలెంట్ భారతీయ గ్రూప్ కొత్త సంస్థే ఈ జుబిలెంట్ బేవరేజెస్




## మళ్లీ 80 వేలపైకి పసిడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: బంగారం ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అత్యధికంగా కొనుగోళ్లు జరుపుతుండటంతో బంగారం మళ్లీ 80 వేల పైకి చేరుకున్నదని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.620 ఎగబాకి మూడు వారాల గరిష్ఠ స్థాయి రూ.80,400 పలికింది. అంతకుముందు ఇది రూ.79,780గా ఉన్నది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర 80 వేలకు చేరుకున్నది. బంగారంతోపాటు వెండి పరుగులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.1,450 పెరిగి నెల గరిష్ఠ స్థాయి రూ.96,300కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,700 డాలర్లకు చేరుకోవడం వల్లనే దేశీయంగా ధరలు పెరుగుతున్నాయని వర్తకులు వెల్లడించారు.